# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

July 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 13 | పేజీలు : 3




## ఏయూ ప్రగతికి విజయసాయి రెడ్డి కృషి నిరుపమానం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రగతికి ఎంపీ వి.విజయసాయి రెడ్డి అందిస్తున్న సహకారం నిరుపమానమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్‌చేసి వర్సిటీ తరపున విజయసాయి రెడ్డికి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నిరాడంబర జీవనం, నిబద్ధత, కష్టించే తత్వం వంటి లక్షణాలను ఆయన నుంచి నేర్చుకోవాలన్నారు. బలమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో ఆయన సమర్ధుడన్నారు. విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయడం, 148 మంది 28 రోజుల ఉద్యోగులకు టైంస్కేల్ వర్తింప చేయడం వెనుక ఆయన కృషిఉందన్నారు. రానున్న కాలంలో ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను సాకారం చేసే దిశగా పనిచేస్తామన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ విద్యా రంగంపై విజయసాయి రెడ్డికి అమితాసక్తన్నారు. నగరాన్ని ఆయన అభివృద్ధి చేస్తున్న విధానం ఆదర్శనీయమన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి విజయసాయి రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య క్రిష్ణమంజరి పవార్ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, సెక్యూరిటీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆటా అద్యక్షులు ఆచార్య జాలాది రవి, ఏయూఇయూ అద్యక్షులు డాక్టర్ జి.రవికుమార్, ఉద్యోగులు రమణా రెడ్డి, త్రినాధ రెడ్డి, మత్సకారుల సంఘం అద్యక్షులు మల్లేటి రాంబాబు, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు సి.హెచ్ లక్ష్మణ బాబు, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఏయూతో...
## ఐఎన్ఎస్ విశ్వకర్మ ఎంఓయూ



**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఐఎన్ఎస్ విశ్వకర్మ అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐఎన్ఎస్ విశ్వకర్మ కమాండింగ్ ఆఫీసర్ సంజీవ్ కుమార్‌లు సంతకాలు చేశారు. దీనిలో భాగంగా ఐఎన్ఎస్ విశ్వకర్మలో పనిచేస్తున్న స్పెషల్ డ్యూటీ షిప్‌రైట్ ఆఫీసర్స్(ఎస్‌డి(ఎస్‌డబల్యూ)లకు ఆంధ్రవిశ్వవిద్యాలయం షిప్ బిల్డింగ్ టెక్నాలజీలో పీజీ డిప్లమోను అందించనుంది. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య ఎస్.పల్లంశెట్టి, సలహాదారు డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, ఐఎన్ఎస్ విశ్వకర్మ అధికారి ఎస్ అదిల్ మెహిదీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏయూకు స్కార్పీన్ క్లాస్ సబ్‌మెరైన్ నమూనాను ఐఎన్ఎస్ విశ్వకర్మ బహూకరించింది. కర్రతో చేసిన ఈ నమూనాను ఏయూ వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీకి అందజేశారు. ఏయూతో గతంలో చేసుకున్న ఎంఓయూలో భాగంగా ఐఎన్ఎస్ విశ్వకర్మకు చెందిన 120 మంది సెయిలర్లకు బిఎస్సీ డిగ్రీలను ప్రధానం చేశారు.

## నీటి వనరుల నిర్వహణ–పర్యావరణ మార్పుల ప్రభావంపై అంతర్జాతీయ వెబినార్

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం,సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహిస్తోంది. ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే వెబినార్ పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఈ రోజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్తమాన సమాజ అవసరాలను గుర్తించి తదనుగుణంగా సదస్సుల నిర్వహణ మంచి పరిణామమన్నారు. సమాజ అవసరాలకు అనుగుణంగా సదస్సులను నిర్వహించాలన్నారు. సదస్సు నిర్వాహకులను అభినందించారు. ప్రస్తుత సమయంలో సాంకేతికతను లాభదాయకంగా మార్చుచుసుకుంటూ సదస్సుల నిర్వహన జరపాలన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.జి మునిరెడ్డి మాట్లాడుతూ వాతావరణ మాప్పులు పర్యావరణంపై ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. వీటి ప్రభావంలో ప్రాంతాల వారీగా వ్యత్యాసం ఉందన్నారు. వలసలు పెరగడం, జనాభా వృద్ది నీటి వనరుల లభ్యతను ప్రభావితం చేస్తున్నాయన్నారు. వీటికి పర్యావరణ మార్పులు తోడవుతున్నాయన్నారు.ప్రపంచ వ్యాప్తంగా నిపుణులు వీటిపై చర్చించి, తగిన పరిష్కారాలను, సూచనలు చేయడం జరుగుతుందన్నారు.

సదస్సులో ప్రధానంగా నదీపరావాహ ప్రాంతాలు, రుతుపవనాలు, పట్టణ వరదలు, భూగర్భ జలాలు, మంచు–గ్లేషియర్‌లు, హైడ్రో పవర్ వినియోగం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.భారత్‌తో పాటు జపాన్, ఆస్ట్రేలియా, మలేషియా, థాయిలాండ్, కువైట్, అమెరిగా తదితర దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సదస్సులో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, విభాగాధిపతి టి.వి ప్రవీణ్ తదితరులు పాల్గొంటారన్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

## విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చిన అధికారులు

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రశ్నలకు, సందేహాలకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఏయూతో ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ఎంఓయూ

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఫుడ్‌క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఫుడ్‌క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఆర్.రవిలు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఫుడ్ క్రాఫ్ట్ నాలుగు కోర్సులను నిర్వహించనుంది. వీటిని సంబంధించిన ఆన్‌లైన్ తరగతులను ఏయూలో నిర్వహిస్తారు. ప్రయోగ పరీక్షలకు ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఏయూలో కేటాయిస్తామన్నారు. దీనిని మరింత అభివృద్ధి చేసి పర్యాటక, ఆతిధ్య రంగాలకు ఉపయుక్తంగా మానవ వనరులను సిద్దం చేస్తామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య ఎస్.పల్లంశెట్టి, సలహాదారు డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.



# కాలానికి అతీతంగా ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ నిలచారు

**వైఎస్ఆర్ ఆశయ సాధన దిశగా పనిచేస్తాం**

**మహానేతను ప్రత్యక్షంగా చూడటం అదృష్టం**

**విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చిన అధికారులు**

**ఏయూన్యూస్, జులై ;**
కాలానికి అతీతంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన మహానాయకుడు వై.ఎస్ రాజశేఖర రెడ్డి అని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి వీసీ ప్రసాద రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎంపీ వి. విజయసాయి రెడ్డి అందించిన శుభాకాంక్షలను ఉద్యోగులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ మహానాయకుల గురించి అందరూ వింటారని, ప్రత్యక్షంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని మనందరం చూసామన్నారు. ప్రజా పక్షపాతిగా నిలుస్తూ ఆయన జన్మదినాన్ని రైతు దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తోందన్నారు. రైతుల పట్ల ఆయన వాత్సల్యానికి ఇది నిదర్శనమన్నారు. మహానేత పాలనలో వర్షాలు విస్తారంగా కురిసి కరువు జాడ కూడా లేదన్నారు. మహానేత ఆశయ సాధన దిశగా ప్రతీ వ్యక్తి పనిచేయాలని పిలుపునిచ్చారు.

మహానేత వై.ఎస్.ఆర్ ప్రవేశ పెట్టిని ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు ప్రతీ కుటుంబానికి ఎంతో మేలు చేసాయన్నారు. నేడు లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి మహానేత అమలు చేసిన పథకాలే కారణమన్నారు. వై.ఎస్ రాజశేఖర రెడ్డి పరిపాలనలో విశ్వవిద్యాలయాలు శోభిల్లాయన్నారు. విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు సైతం ఆయన ఎన్నో వరాలను అందించారని గుర్తుచేసుకున్నారు. మహానేత తనయునిగా నేడు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి తన తండ్రికి ఇచ్చిన మాటకోసం తన జీవితంలో అత్యంత కీలకమైన దశాబ్ద కాలాన్ని ప్రజలతో గడిపి, నేడు ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు.
ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచి ప్రజా పక్షపాతిగా నిలుస్తూ వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల ముఖ్యమంత్రిగా నిలచారన్నారు. ఇక ఉత్తరాంధ్ర విషయానికి వస్తే పూర్తిస్థాయిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించడం జరిగిందన్నారు. కలకత్తా, చెన్నయ్‌లను మించిన స్థాయిలో విశాఖ మహానగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ది వై.ఎస్ జగన్ పాలనలో సాకారం అవుతుందన్నారు. గతంలో విశాఖలో ఐటి సంస్థలు కేవలం కాగితాలపైనే ఉండేవని, నేడు కార్యరూపం దాల్చి సంస్థల స్థాపన సాధ్యపడిందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రానున్న రెండు సంవత్సరాలలో సమూల మార్పులు, ప్రగతి సాధ్యపడుతుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యకు తాను ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి క్రమశిక్షణతో కూడిన అభివృద్ధిని సాధిస్తామని ప్రతిన బూనాలన్నారు. రాష్ట్రంలోనే తొలి విగ్రహాన్ని ఏయూలో నెలకొల్పడం జరిగిందన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి శాంతిని కాంక్షిస్తూ పావురాలు ఎగురవేసారు. బెలూన్లను ఎగురవేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్,ఆటా అద్యక్షులు ఆచార్య జాలాది రవి, ఏయూఇయూ అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్, విశ్రాంత ఆచార్యుల సంఘం అద్యక్షులు ఆచార్య టి.తిమ్మారెడ్డి, హాస్టల్ ఉద్యోగుల సంఘం అద్యక్షులు కె. అప్పారావు,పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, డీన్‌లు, ఆచార్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్గా శ్రీనివాస రావు

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్గా స్టాటస్టిక్స్ విభాగం ఆచార్యులు కె.శ్రీనివాస రావు నియమితులయ్యారు. గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఆచార్య శ్రీనివాస రావుకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఆగష్టు 1న ఆచార్య శ్రీనివాస రావు నూతన ప్రిన్సిపాల్గా పదవీ బాధ్యతలు చేపడతారు. ప్రస్తుతం ఆచార్య శ్రీనివాస రావు స్టాటస్టిక్స్ విభాగాధిపతిగా, ఏపిసెట్ మెంబర్ సెక్రటరీగా, ఏపిఆర్సెట్ కన్వీనర్గా సేవలు అందిస్తున్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



# లోకిరెడ్డి ఉమా శిరీషకు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగపు పరిశోధక విద్యార్థిని లోకరెడ్డి ఉమా శిరీషకు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. సంబంధిత ఉత్తర్వులను ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఉమా శిరీషకు అందించారు. ఆచార్య గాజ్జ యోహన్‌బాబు పర్యవేక్షణలో జరిపిన ఈ పరిశోధన కొలకవారి ఇనాక్ నవలల ఈ స్త్రీ చైతన్యం" అనే అంశంపై ఈ పరిశోధన సాగింది. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు తెలుగు విభాగ ఆచార్యులు, పరిశోధకులు ఆమెను అభినందించారు.



# ఘనంగా మద్ది గోపాలకృష్ణారెడ్డి వర్ధంతి

**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య మద్ది గోపాలకృష్ణారెడ్డి 13వ వర్ధంతిని ఏయూలో నిర్వహించారు. సోమవారం ఏయూలోని ఎకనమిక్స్ డిపార్టుమెంట్ ఎదు రుగా ఉన్న ఆచార్య మద్ది గోపాలకృష్ణారెడ్డి విగ్రహానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఎ.పి. ఆర్.జె. యు.కె.టి కుల పతి ఆచార్య కె.సి. రెడ్డి, ఏయూ దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య పి.హరిప్రకా ష్ లు పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో వి. ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, ఏయూ పూర్వ రెక్టార్ ఆచార్య ఎం. ప్రసాదరావు, నన్నయ వర్సిటీ పాలకమండలి సభ్యులు తిమ్మారెడ్డి, డాక్టర్ జి.రవికుమార్, ప్రశాంత్ రెడ్డి, కొయ్య ప్రసాదరెడ్డి, పితాని ప్రసాద్, డాక్టర్ ఎల్.వి. ప్రదీప్ పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీ రెక్టార్‌గా ఆచార్య కె.సమత

## అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, జులై ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టార్‌గా ఏయూ భౌతిక శాస్త్ర విభాగం ఆచార్యులు కె.సమత నియమితులయ్యారు. శుక్రవారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఆచార్య సమతకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణమంజరి పవార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మహిళలకు పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో వర్సిటీలో అత్యున్నత పదవుల్లో మహిళలకు సముచిత స్థానం ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం విశ్వవిద్యాలయం పరిపాలనలో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పాలక మండలి సభ్యుల్లో సైతం అధికశాతం మంది మహిళలకు స్థానం ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన రెక్టార్‌గా మహిళలకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఇప్పటికే వర్సిటీలో పలు పరిపాలనా పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోంది. తాజాగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ రెక్టార్‌గా ఆచార్య సమత నియామకం జరిగింది.

# స్ఫూర్తి ప్రదాత అల్లూరి

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కష్ణమోహన్

**ఏయూన్యూస్, జులై ;** స్వాతంత్ర్య సమరయోధుడు, విప్ల వజ్యోతి అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో యువత ముం దుకుసాగాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కష్ణమోహన్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడి జయంత్యుత్సవం సంద ర్భంగా శనివారం ఏయూలోని అల్లూరి సీతారామరాజు హిస్టరీ అండ్ ట్రైబల్స్టడీస్లో అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. రిజిస్ట్రార్ మాట్లా డుతూ దేశ స్వేచ్ఛ కోసం అల్లూరి చేసిన పోరాటాన్ని నేటి తరం గుర్తుచేసుకోవాలన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య వి. విజయలక్ష్మి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి.. రమణమూర్తి, ఆచార్య డి.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422